23-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తమ చార్టును పెట్టుకున్నట్లయితే మనం ముందుకు వెళ్తున్నామా లేక వెనుకకు వెళ్తున్నామా అన్నది తెలుస్తుంది, దేహాభిమానము వెనుకకు తీసుకువెళ్తుంది, దేహీ-అభిమానీ స్థితి ముందుకు తీసుకువెళ్తుంది"

ప్రశ్న:- సత్యయుగ ఆదిలో వచ్చేటువంటి ఆత్మ మరియు ఆలస్యంగా వచ్చేటువంటి ఆత్మ మధ్యన ఉండే ముఖ్యమైన తేడా ఏముంటుంది?

జవాబు:- ఆదిలో వచ్చే ఆత్మలు సుఖపు ఆశను పెట్టుకుంటారు ఎందుకంటే సత్యయుగపు ఆది సనాతన ధర్మం చాలా సుఖమిచ్చేటువంటిది. ఆలస్యంగా వచ్చే ఆత్మకు సుఖాన్ని అడగడం రానే రాదు, వారు శాంతి-శాంతి అనే అడుగుతారు. అనంతమైన తండ్రి నుండి సుఖము మరియు శాంతి యొక్క వారసత్వము ప్రతి ఆత్మకు ప్రాప్తిసుంది.

ఓం శాంతి. భగవానువాచ. భగవానువాచ అని అన్నప్పుడు పిల్లల బుద్ధిలోకి శ్రీకృష్ణుడు రాడు. బుద్ధిలోకి శివబాబాయే వస్తారు. ముఖ్యమైన విషయము - తండ్రి పరిచయాన్ని ఇవ్వడము, ఎందుకంటే తండ్రి నుండే వారసత్వం లభిస్తుంది. మేము శివబాబా అనుచరులము అని మీరు ఈ విధంగా అనరు. అలా కాదు, మనం శివబాబాకు పిల్లలము. ఎల్లప్పుడూ స్వయాన్ని పిల్లలుగా భావించండి. వారు తండ్రి-టీచరు-గురువు కూడా అని ఇంకెవ్వరికీ తెలియదు. పిల్లలైన మీలో కూడా మర్చిపోయేవారు చాలామంది ఉన్నారు. ఇది గుర్తున్నా కూడా అహో సౌభాగ్యము. బాబాను మర్చిపోతారు మళ్ళీ లౌకిక దేహ సంబంధాలు గుర్తుకు వస్తాయి. వాస్తవానికి మీ బుద్ధి నుండి మిగిలినవన్నీ తొలగిపోవాలి. ఒక్క తండ్రే గుర్తుండాలి. మీరంటారు - త్వమేవ మాతాశ్చ పితా... ఒకవేళ ఇంకెవరైనా గుర్తుకు వస్తే, సద్గతిలోకి వెళుతున్నాము అని అనరు, దేహాభిమానంలో ఉన్నారు కావున దుర్గతియే కలుగుతుంది, దేహీ-అభిమానులుగా ఉన్నట్లయితే సద్గతి లభిస్తుంది. అప్పుడప్పుడు క్రిందికి, అప్పుడప్పుడు పైకి ఎక్కుతూ-దిగుతూ ఉంటారు. అప్పుడప్పుడు ముందుకు వెళ్తారు, అప్పుడప్పుడు వెనుకకు వెళ్తారు. దేహాభిమానంలోకైతే చాలామంది వస్తారు, అందుకే బాబా ఎల్లప్పుడూ చెప్తారు, చార్టు పెట్టినట్లయితే మనం ముందుకు వెళ్తున్నామా లేక వెనుకకు వెళ్తున్నామా అన్నది తెలుస్తుంది. స్మృతి పైనే మొత్తం ఆధారపడి ఉంది. కిందా-మీదా అవుతూనే ఉంటారు. పిల్లలు నడుస్తూ-నడుస్తూ అలసిపోతారు. బాబా, ఇలా అవుతోంది, స్మృతిని మర్చిపోతున్నాము అని మళ్ళీ దుఃఖంతో మొరపెట్టుకుంటూ ఉంటారు. దేహాభిమానంలోకి రావడంతోనే వెనుకకు వెళ్ళిపోతారు. ఏదో ఒక పాపం చేస్తారు. మొత్తం స్మృతి పైనే ఆధారపడి ఉంది. స్మృతితో ఆయువు పెరుగుతుంది, అందుకే యోగము అన్న పదము ప్రసిద్ధమైనది. జ్ఞానమైతే చాలా సహజమైన సబ్జెక్ట్. జ్ఞానం కూడా లేనివారు, అలాగే యోగము కూడా లేనివారు ఎందరో ఉన్నారు, దీనితో ఎంతో నష్టం కలుగుతుంది. చాలామంది కష్టపడరు. చదువులో నంబరువారుగా అయితే ఉంటారు. వీరు ఎంతవరకు సేవ చేస్తున్నారు మరియు ఎవరి సేవను చేస్తున్నారు అన్నది చదువు ద్వారా అర్థం చేసుకోవచ్చు. అందరికీ శివబాబా పరిచయమును ఇవ్వాలి. మీకు తెలుసు, అనంతమైన వారసత్వము ఒక్క అనంతమైన తండ్రి నుండే లభిస్తుంది. ముఖ్యమైనవారు మాతా-పితలు మరియు పిల్లలైన మీరు. ఇది ఈశ్వరీయ కుటుంబము. మేము శివబాబా సంతానము, వారి నుండే వారసత్వాన్ని తీసుకోవాలి అని ఇంకెవరి బుద్ధిలోనూ ఈ విషయం ఉండదు. ఒక్క తండ్రినే స్మృతి చేయాలి, అది కూడా నిరాకారుడైన శివబాబానే, పరిచయమే ఈ విధంగా ఇవ్వండి. వారైతే అనంతమైన తండ్రి. వారిని సర్వవ్యాపి అని ఎలా అనగలరు! అలా అయితే, వారి నుండి వారసత్వాన్ని ఎలా పొందుతారు? పావనులుగా ఎలా అవుతారు? అలా అవ్వనే అవ్వలేరు. తండ్రి ఘడియ-ఘడియ అంటారు - మన్మనాభవ, నన్ను స్మృతి చేయండి. ఇది ఎవ్వరికీ తెలియదు. వాస్తవానికి శ్రీకృష్ణుని గురించి కూడా అందరికీ తెలియదు. ఆ నెమలి-పింఛధారి ఇక్కడకు ఎలా వస్తారు? ఇది చాలా ఉన్నతమైన జ్ఞానము. ఉన్నతమైన జ్ఞానంలో తప్పకుండా కొంచెం కష్టం కూడా ఉంటుంది. సహజము అన్న పేరు కూడా ఉంది. తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవడమైతే సహజమే కదా. పిల్లలు కష్టము అని ఎందుకు భావిస్తున్నారు? ఎందుకంటే తండ్రిని స్మృతి చేయలేరు.

బాబా పిల్లలకు దుర్గతి మరియు సద్గతి యొక్క రహస్యాన్ని కూడా అర్థం చేయించారు. ఈ సమయంలో అందరూ దుర్గతిలోకి వెళ్తున్నారు. మనుష్య మతము దుర్గతిలోకి తీసుకువెళ్తుంది, ఇది ఈశ్వరీయ మతము, అందుకే బాబా వ్యత్యాసాన్ని తయారుచేయిస్తారు. మనుష్యులు ప్రతి ఒక్కరు తమను తాము ప్రశ్నించుకోవాలి, నేను నరకవాసినా లేక స్వర్గవాసినా? ఇప్పుడు సత్యయుగం ఎక్కడ ఉంది? కానీ మనుష్యులు ఏమీ అర్థం చేసుకోరు. సత్యయుగాన్ని కూడా

కల్పనగా భావిస్తారు. అనేక మతాలు ఉన్నాయి, అనేక మతాలతో దుర్గతి లభిస్తుంది. ఏక మతముతో సద్గతి లభిస్తుంది. ఇదైతే చాలా మంచి స్లోగన్ - మనుష్యులు, మనుష్యులను దుర్గతిలోకి తీసుకువెళ్ళారు, ఒక్క ఈశ్వరుడే అందరికీ సద్గతిని ఇస్తారు'' కావున మీరు శుభాన్నే పలుకుతారు కదా. తండ్రిని మహిమ చేస్తారు. వారు సర్వులకు తండ్రి, సర్వులకు సద్గతినిస్తారు. పిల్లలకు తండ్రి ఎంతగానో అర్థం చేయించారు, ప్రభాత సమయంలో ఊరేగింపు చెయ్యండి. హెవెన్లీ గాడ్ ఫాదర్ మాకు ఈ పదవిని ప్రాప్తింపజేస్తున్నారు, ఇప్పుడు నరకం యొక్క అంతిమము రానున్నది అని చెప్పండి. అర్థం చేయించడంలో శ్రమ అయితే చేయవలసి ఉంటుంది. విమానాల ద్వారా కరపత్రాలను వేయవచ్చు. మనమైతే ఒక్క తండ్రి మహిమనే చేస్తాము, వారే సర్వుల సద్గతి దాత. తండ్రి అంటారు - పిల్లలూ, నేను మీకు సద్గతిని ఇస్తాను. మళ్ళీ మీకు దుర్గతిని ఇచ్చేవారు ఎవరు? అర్ధకల్పము స్వర్గము, ఆ తర్వాత నరకము అని అనడము జరుగుతుంది. రావణ రాజ్యం అంటేనే ఆసురీ రాజ్యము, రావణుడి తప్పుడు మతము ద్వారా కిందకు దిగజారుతూనే వస్తారు. పతిత-పావనుడు తండ్రి ఒక్కరే, మనం తండ్రి ద్వారా విశ్వానికి యజమానులుగా అవుతున్నాము. ఈ శరీరము నుండి కూడా మోహాన్ని తొలగించివేయాలి. ఒకవేళ హంస-కొంగ కలిసి ఉన్నట్లయితే మోహం ఎలా తొలగుతుంది? ప్రతి ఒక్కరి పరిస్థితిని చూడడం జరుగుతుంది. ధైర్యము ఉంది, మీ శరీర నిర్వహణను మీకు మీరుగా చేసుకోగలరు అన్నప్పుడు మరి ఎక్కువ జంజాటాలలోకి ఎందుకు చిక్కుకుంటారు? కడుపు ఎక్కువేమీ తినదు, కేవలం రెండు రొట్టెలను తినండి, ఇంకే చింతా లేదు. అయినా మీతో మీరు ప్రతిజ్ఞ చేసుకోవాలి - తండ్రినే స్మృతి చేయాలి, దానితో అన్ని వికర్మలు వినాశనమైపోవాలి. దీని అర్థం వ్యాపారం చేసుకోకూడదని కాదు. వ్యాపారం చేయకపోతే ధనం ఎక్కడి నుండి వస్తుంది? అడుక్కోనేదైతే లేదు. ఇదైతే ఇల్లు, శివబాబా భండారము నుండి తింటారు. ఒకవేళ సేవ చేయడం లేదు, ఊరికే అలా తింటున్నారు అంటే అడుక్కుని తినడం వంటిది. 21 జన్మలు తర్వాత సేవ చేయవలసి వస్తుంది. రాజు నుండి మొదలుకొని పేదవాని వరకు అందరూ ఇక్కడే ఉన్నారు, వారు అక్కడ కూడా ఉన్నారు, కానీ అక్కడ సదా సుఖం ఉంటుంది, ఇక్కడ సదా దుఃఖం ఉంటుంది. పొజిషన్ అయితే ఉంటుంది కదా. తండ్రితో పూర్తి యోగాన్ని ఉంచాలి. సేవ చేయాలి. నేను యజ్ఞానికి ఎంతగా సేవ చేస్తున్నాను? అని హృదయాన్ని ప్రశ్నించుకోవాలి. ఈశ్వరుని వద్ద అన్ని లెక్కలు తయారై-తయారుచేయబడి ఉన్నాయి అని అంటారు. ఈ నడవడిక ద్వారా ఏం పదవిని పొందుతాను? అని దానిని సాక్షిగా అయి చూడడం జరుగుతుంది. శ్రీమతంపై నడవడం ద్వారా ఎంత ఉన్నత పదవిని పొందుతారో కూడా అర్థం చేసుకోగలరు, నడవకపోతే ఎంత తక్కువ పదవి ఉంటుంది. ఇవన్నీ అర్థం చేసుకోవలసిన విషయాలు. మీ వద్దకు ప్రదర్శనీలోకి ఏ ధర్మంవారు వచ్చినా సరే, వారికి చెప్పండి - అనంతమైన తండ్రి నుండి అనంతమైన సుఖ-శాంతుల వారసత్వం లభిస్తుంది. అనంతమైన తండ్రే శాంతి దాత. వారినే శాంతి దేవ అని అంటారు. ఇప్పుడు జడ చిత్రం శాంతిని ఏమైనా ఇవ్వగలదా. మీ స్వధర్మం శాంతి అని తండ్రి అంటారు. మీరు శాంతిధామానికి వెళ్ళాలనుకుంటారు. శివబాబా, శాంతిని ఇవ్వండి అని అంటారు, మరి తండ్రి ఎందుకు ఇవ్వరు? తండ్రి పిల్లలకు వారసత్వాన్ని ఇవ్వరా? శివబాబా, సుఖాన్ని ఇవ్వండి అని అంటారు. వారైతే స్వర్గాన్ని స్థాపన చేసేవారు, మరి సుఖాన్ని ఎందుకివ్వరు? వారిని స్మృతే చేయడం లేదు, వారిని అడగడమే లేదు అంటే వారు కూడా ఏమిస్తారు? శాంతిసాగరుడైతే బాబాయే కదా. మీరు సుఖాన్ని కోరుకుంటారు, తండ్రి అంటారు, శాంతి తర్వాత మళ్ళీ సుఖములోకి వచ్చేది ఉంది. మొట్టమొదట ఎవరైతే వస్తారో వారు సుఖాన్ని పొందుతారు. ఆలస్యంగా వచ్చేవారికి సుఖాన్ని కోరుకోవడం రానే రాదు. వారు ముక్తినే కోరుకుంటారు. మొదట అందరూ ముక్తిలోకి వెళ్తారు. అక్కడైతే దుఃఖం ఉండనే ఉండదు.

మనం ముక్తిధామంలోకి వెళ్ళి తర్వాత జీవన్ముక్తిలోకి వస్తామని మీకు తెలుసు. మిగిలినవారంతా ముక్తిలోకి వెళ్ళిపోతారు. దీనిని వినాశన సమయం అని అంటారు. అందరి లెక్కాచారాలు సమాప్తమవ్వనున్నాయి, జంతువులకు కూడా లెక్కాచారం ఉంటుంది కదా. కొన్ని-కొన్ని జంతువులు రాజుల వద్ద ఉంటాయి, వాటికి ఎంతటి పాలన జరుగుతుంది. రేస్ గుర్రాలను ఎంతగా సంభాళించడం జరుగుతుంది ఎందుకంటే గుర్రాలు వేగంగా పరిగెత్తితే సంపాదన బాగా ఉంటుంది. యజమాని తప్పకుండా ప్రేమిస్తారు. ఇది కూడా డ్రామాలో నిశ్చయించబడి ఉంది. అక్కడ ఇవి ఉండనే ఉండవు. ఈ రేసులు మొదలైనవి తర్వాత ప్రారంభమయ్యాయి. ఇది అంతా తయారై-తయారుచేయబడిన ఆట. సృష్టి ఆదిమధ్యాంతాలను కూడా ఇప్పుడు మీరు తెలుసుకున్నారు. ఆదిలో చాలా కొద్దిమంది మనుష్యులు ఉంటారు. మనం విశ్వంపై రాజ్యం చేస్తూ ఉంటాము. ప్రతి ఒక్కరు అర్థం చేసుకోగలరు - నేను అలా తయారవ్వగలనా లేదా? నేను అనేకుల కళ్యాణము చేస్తున్నానా? అని తండ్రి లభించారు అన్నప్పుడు ఇందులో కష్టపడవలసి ఉంటుంది. ప్రపంచంలోని వారైతే పరస్పరంలో పోట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు, వినాశనం కొరకు ఏమేమి తయారుచేస్తూ ఉంటారు? ఎలాంటి-ఎలాంటి బాంబులను తయారుచేస్తారు అంటే దానితో నిప్పు అంటుకుంటుంది. ప్రపంచానికి నిప్పు అంటే ఏమైనా తక్కువగా అంటుకుంటుందా. ఆర్పేవారు ఎవ్వరూ ఉండరు. లెక్కలేనన్ని బాంబులను తయారుచేస్తూ

ఉంటారు. అందులో గ్యాస్, విషం మొదలైనవి వేస్తారు, ఆ గాలి సోకగానే అందరూ అంతమైపోతారు. మృత్యువైతే ఎదురుగా నిలబడి ఉంది, అందుకే తండ్రి అంటారు, వారసత్వాన్ని తీసుకోవాలి అంటే తీసుకోండి. కష్టపడండి. వ్యాపారాలు మొదలైనవాటిలోకి ఎక్కువగా వెళ్ళకండి. ఎంతగా ధ్యాస పెట్టవలసి ఉంటుంది. బాబా అయితే వీరిని విడిపించారు. ఇప్పుడు ఇది ఛీఛీ ప్రపంచము. పిల్లలైన మీరు తండ్రిని స్మృతి చేయాలి, తద్వారా మీ వికర్మలు వినాశనమైపోవాలి మరియు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. ఎంతో ప్రేమగా స్మృతి చేయాలి. లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని చూడడంతోనే మనసు సంతోషపడుతుంది. ఇది మన లక్ష్యము, ఉద్దేశ్యము. పూజలు చేసేవారము కానీ మేము ఈ విధంగా అవ్వగల్గుతాము అన్నది ఏమైనా తెలుసా. నిన్న పూజారులుగా ఉండేవారము, ఈ రోజు పూజ్యులుగా అవుతున్నాము. బాబా వచ్చారు ఇక పూజను వదిలేసారు. తండ్రి వినాశనము మరియు స్థాపన యొక్క సాక్షాత్కారమును చేయించారు కదా. మనం విశ్వానికి యజమానులుగా అవుతాము. ఇవన్నీ అయితే అంతమవ్వనున్నాయి, మరి మనం తండ్రిని ఎందుకు స్మృతి చేయకూడదు. బాబా, మీరు ఎంత మధురమైనవారు అని లోలోపల ఒక్కరి మహిమనే గానం చేస్తూ ఉంటారు.

మీకు తెలుసు, ఆత్మలైన మన అందరికీ తండ్రి వారొక్కరే, వారి నుండే వారసత్వం లభిస్తుంది. మనం భక్తి మార్గంలో వారిని గుర్తు చేసేవారము, వారు పరంధామంలో నివసించేవారు, అందుకే వారి చిత్రము కూడా ఉంది. ఒకవేళ వారు వచ్చి ఉండకపోతే చిత్రము ఎందుకు ఉంటుంది? శివ జయంతిని కూడా జరుపుతారు. వారినే పరమపిత పరమాత్మ అని అంటారు. మిగిలినవారందరినీ మనుష్యులు లేక దేవతలు అని అంటారు. అన్నింటికన్నా ముందు ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం ఉండేది, ఆ తర్వాత వేరే ధర్మాలు వచ్చాయి. మరి ఇటువంటి తండ్రిని ఎంత ప్రేమగా స్మృతి చేయాలి. భక్తి మార్గంలోనైతే ఎంతగానో దుఃఖంతో మొరపెట్టుకుంటారు, దాని అర్థమేమీ తెలియదు. ఏది తోస్తే అది మహిమ చేస్తూ ఉంటారు. అనేక మహిమలు ఉన్నాయి. తండ్రిని ఏమని మహిమ చేస్తారు. నీవే కృష్ణుడవు, నీవే వ్యాసుడవు, నీవే ఫలానావు.... ఇదైతే నింద అయినట్లు. తండ్రికి ఎంతగా అపకారము చేస్తారు. తండ్రి అంటారు, డ్రామా అనుసారంగా వీరంతా నాకు అపకారము చేస్తారు, మళ్ళీ నేను వచ్చి సర్వులకు ఉపకారమును, సర్వులకు సద్గతిని చేస్తాను. కొత్త ప్రపంచాన్ని స్థాపన చేసేందుకు నేను వచ్చాను. ఇదే ఓటమి-గెలుపుల ఆట. ఇది 5,000 సంవత్సరాల తయారై-తయారుచేయబడిన డ్రామా, ఇందులో కొద్దిగా కూడా తేడా ఉండజాలదు. ఈ డ్రామా రహస్యాన్ని తండ్రి తప్ప ఎవ్వరూ అర్థం చేయించలేరు. మనుష్య మతాలైతే అనేకము వెలువడుతూ ఉంటాయి. దేవతా మతమైతే లభించనే లభించదు. మిగిలినవన్నీ మనుష్య మతాలు. ప్రతి ఒక్కరు తమ తెలివిని చూపుతూ ఉంటారు. ఇప్పుడు మీరు ఇంకెవ్వరినీ స్మృతి చేయకూడదు. ఆత్మ కేవలం తన తండ్రిని స్మృతి చేస్తూ ఉండాలి. శ్రమ చేయాలి. ఏ విధంగా భక్తులు కూడా శ్రమిస్తారు కదా. ఎంతో శ్రద్ధతో భక్తి చేస్తారు. అదైతే భక్తి, మీదైతే జ్ఞానం యొక్క శ్రమ. భక్తిలో తక్కువ శ్రమ చేస్తారా? రోజు 100 సార్లు మాలను తిప్పమని గురువులు చెప్తారు, మళ్ళీ చిన్న గది లో కూర్చుండిపోతారు. మాలను తిప్పుతూ-తిప్పుతూ గంటైపోతుంది. ఎక్కువలో ఎక్కువ రామ-రామ అని జపిస్తూ ఉంటారు, ఇక్కడైతే మీరు తండ్రి స్మృతిలో ఉండాలి. ఎంతో ప్రేమగా స్మృతి చేయాలి. ఎంత మధురాతి మధురమైన బాబా. వారు కేవలం నన్ను స్మృతి చేయండి మరియు దైవీ గుణాలను ధారణ చేయండి అని అంటారు. స్వయం చేసినప్పుడే ఇతరులకు కూడా మార్గాన్ని తెలియజేస్తారు. తండ్రి వంటి మధురమైనవారు ఇంకెవ్వరూ ఉండజాలరు. కల్పం తర్వాత మీకు మధురమైన బాబా లభిస్తారు. అయినా కూడా ఇటువంటి మధురమైన తండ్రిని ఎందుకు మర్చిపోతారో తెలియదు! తండ్రి స్వర్గ రచయిత, మరి మీరు కూడా తప్పకుండా స్వర్గానికి యజమానులుగా అవుతారు. కానీ తుప్పును తొలగించుకునేందుకు తండ్రిని స్మృతి చేయండి. స్మృతి చేయకుండా ఉండేందుకు అటువంటి కష్టం ఏమొస్తుందో చెప్పండి, కారణం చెప్పండి, తండ్రిని స్మృతి చేయడం కష్టమా? అచ్ఛా!

మధురాతి-మధురమైన లక్కీ సితారలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శరీర నిర్వహణార్థము కర్మలు తప్పకుండా చేయండి కానీ ఎక్కువగా జంజాటాలలో చిక్కుకోకూడదు. తండ్రిని మరపింపజేసే విధంగా వ్యాపార-వ్యవహారాలు మొదలైనవాటి గురించి ఆలోచించకూడదు.

2. అనేక మనుష్య మతాలను వదిలి ఒక్క తండ్రి మతముపై నడవాలి. ఒక్క తండ్రి యొక్క మహిమనే గానం చేయాలి.

ఒక్క తండ్రినే ప్రేమించాలి, మిగిలిన వారందరి నుండి మోహాన్ని తొలగించాలి.

వరదానము:- అనంతమైన వైరాగ్య వృత్తి ద్వారా పాత సంస్కారాల దాడి నుండి సురక్షితముగా ఉండే మాస్టర్ నాలెడ్జ్ ఫుల్ భవ

పాత సంస్కారాల కారణంగా సేవలో మరియు సంబంధ-సంపర్కాలలో విఘ్నాలు కలుగుతాయి. సంస్కారాలే భిన్న-భిన్న రూపాలతో తమవైపుకు ఆకర్షితం చేస్తాయి. ఎక్కడైతే ఏదో ఒక వైపుకు ఆకర్షణ ఉంటుందో, అక్కడ వైరాగ్యము ఉండదు. సంస్కారాల యొక్క దాగి ఉన్న అంశము ఉన్నా కానీ, సమయం అనుసారంగా వంశము యొక్క రూపాన్ని ధరిస్తాయి, పరవశం చేస్తాయి కావున నాలెడ్జ్ ఫుల్ గా అయ్యి, అనంతమైన వైరాగ్య వృత్తి ద్వారా పాత సంస్కారాలు, సంబంధాలు, పదార్థాల దాడి నుండి ముక్తులుగా అవ్వండి. అప్పుడు సురక్షితముగా ఉంటారు.

స్లోగన్:- మాయ విషయంలో నిర్భయులుగా అవ్వండి మరియు పరస్పర సంబంధాలలో నిర్మానచిత్తులుగా అవ్వండి.